**సర్ సీవోసాగర్ రామ్‌గులాం మరియు సర్ అనిరుధ్ జగన్నాథ్ సమాధుల వద్ద ప్రధానమంత్రి పుష్ప నివాళి అర్పించారు (మార్చి 11, 2025)**

మార్చి 11, 2025

పాంపల్‌మూస్‌లోని సర్ సీవోసాగర్ రామ్‌గులాం బొటానిక్ గార్డెన్ వద్ద సర్ సీవోసాగర్ రామ్‌గులాం, సర్ అనిరుద్ధ్ జగన్నాథ్ సమాధుల వద్ద ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించారు. మారిషస్ ప్రధానమంత్రి శ్రీ నవీన్‌చంద్ర రామ్‌గులాంతో కలిసి ప్రధాని మోదీ నివాళి అర్పించారు. మారిషస్ పురోగతిలో మరియు భారతదేశం-మారిషస్ సంబంధాలకు బలమైన పునాదిని నిర్మించడంలో ఇరువురు నాయకులు చేసిన కృషిని ప్రధాన మంత్రి గుర్తు చేసుకున్నారు.

2. పుష్ప నివాళి కార్యక్రమం తరువాత, ఆ చారిత్రక ఉద్యానవనంలో ప్రధాన మంత్రి మోదీ మరియు మారిషస్ ప్రధాన మంత్రి గౌరవనీయులు నవీన్‌చంద్ర రామ్‌గులాం "ఏక్ పేడ్ మా కె నామ్" కార్యక్రమం కింద ఒక చెట్టును నాటారు.

పోర్ట్ లూయిస్

మార్చి 11, 2025